# * కర్తవ్యం *

♦ ఆరుమిల్లి విశ్వనాథరావు ♦

అయిదువేల రూపాయిల కట్నంతో అమ్మాయిని స్థిరపర్చి ముహూర్తంకూడా నిశ్చయించేసి, వెంటనే రమ్మంటూ కాకినాడలో చదువుకుంటూన్న అబ్బాయికి వుత్తరంరాశారు సుబ్బారాయుడుగారు. వచ్చాక చెప్పవచ్చునని ఉత్తరంలో పెళ్ళిసంగతి రాయలేదు. స్నానంచెయ్యటం అయింది. భోజనానికింకా టయిము కాలేదంటూ కాఫీ కాయించి తాగాడు. ఆతర్వాత సుభద్రమ్మగారు అబ్బాయితో పెళ్ళివిషయం ఇలా ప్రస్తావించింది.

'ఉత్తరం చేరిందా?'

'ఉత్తరం చూసుకునేగానే బయలుదేరింది. ఇంతకీ సంగతి?'

తనే అడిగేశాడు.

'సంబంధం నిశ్చయించారు.'

'ఎవరికీ?'

అన్నాడు. తనకే అని తెలుసున్నప్పటికీ.

'నీకే, ఇంకెవరున్నారు? అయిదువేలు.'

'నాకు తెలీకుండానే! కాకపోయినా ఐదువేలుదాకా మొగ్గేంతటి ఆధిక్యతలు నాయందేమున్నై? ఏవూరేం?'

'బాగుందిరా! ఇంకా తక్కువకదూ? మన తాహతును బట్టిచూస్తే, అమ్మాయి అప్సరసలా అన్ని విధాల బావుంటుందని స్థిరపర్చేశారు. వారంరోజు లుంది ముహూర్తం.'

అంటూ అబ్బాయి మొహంలోనికి చూసింది, ఇష్టతో అయిష్టతో తెల్సుకోవాలనే వుద్దేశంతో. వెంటనే శేషు మొహంలో నూటికి నూరుపాళ్లూ అయిష్టత స్ఫురించింది.

'అసలు నాన్నవుద్దేశ్యం ఏమిటి? ఈ కుర్రవెధవతో ఆలోచించేదేమనుకున్నాడు కాబోలును. అంతేగా నాకుతెలీకుండా నిశ్చయించటంలోని అంతరార్థం. ఏదెలావున్నా నాకుమాత్రం అక్కర్లేదు.'

కచ్చితంగా చెప్పేశాడు.

'అలా ముందువెనుకలు ఆలోచించకుండా మాట్లాడుతావేరా! నీకు నచ్చందియే విషయం?'

తాపీగానే అడిగిందావిడ.

'క్రయధనం.'

'క్రయధనమేమిటి?'

'అదే కట్నమని పిలిపించుకునేది, పిలవబడేది.'

'క్రయధన మెందుకయిందీ, అదోహ లాంచనము. ఆ లాంచనంతో నేవుంది యీ రోజుల్లో మోజు. మా అబ్బాయికి అంతకట్నం యిచ్చారంటే యెంత గొప్ప! ఎంతగౌరవం!! కట్నం లేకపోతే యెంత

న్యానతో యెరుగుదువ్? అబ్బాయిలో యేదో పెద్ద లోటు వుండబట్టే కట్నం రాలేదంటారు. ప్రతివాళ్లూ ఆశ్చర్యంగా అడగటము ప్రారంభిస్తారు. మనకే బావుండదు. పిచ్చిపిచ్చి వేషాలు వెయ్యకు. ఉపన్యాసాలు వినీ, వ్యాసాలు చదివీ, సినిమాలు చూసి నువ్విలా మారావని నాకు తెల్సు. అవన్నీ తాత్కాలికం. ఆ చెప్పేవాళ్ళూ, ఆ రాసేవాళ్ళూ, ఆవిషయం యేమంత ఆచరణలో పెడుతున్నారో యెవరెరుగని విషయం.'

అంటూ చిన్ని వుపన్యాసాన్ని దంచిందావిడ. కాని శేషులో ఆ వుపన్యాసము యేం పనిచేసినట్టు కన్పించలేదు. పైగా యిలా ప్రారంభించాడు.

'నువ్వు వెయ్యిచెప్పు లక్షచెప్పు కట్నం పెళ్లి నేను యెంతమాత్రం చేసుకోను నాకువద్దు. ఇరవై మంది మిత్రులమధ్య సంతకంచేసి నేను ప్రమాణం చేసాను. నావాగ్దానం నేను తప్పను, తప్పలేను. దేశాభ్యుదయానికి, సంఘక్షేమానికి, ఆడుబిడ్డలగన్న తలిదండ్రుల ఆక్రందనాల్ని అరికట్టటానికి, మేము పాటుపడతాం. మాకు చేతనయిన త్యాగాన్ని మేంచేస్తాం. యీ వరశుల్క పిశాచాన్ని మేము నిరోధించాము, నిషేధించాము. మా ప్రయత్నాలు విజయమయ్యేందుకు మేము యెన్ని అగచాట్లకయినా తలలొగ్గుతాం. నాన్నగారితో చెప్పు కట్నం రద్దుపరిస్తే యీపెళ్లి చేసుకుంటాను. లేకపోతే చాలాగొడవలు జరగాల్సుంటుంది.'

అంటూ అక్కణ్నించిలేచి బయటికి వెళ్లిపోయాడు.

* * *

ఆరాత్రి తండ్రీకొడుకులమధ్య చాలా గొడవలు జరిగినై. ససేమిరా నాకువద్దు అని ఒకే మాట మీద కూర్చున్నాడు శేషు. ఎన్నివిధాల చెప్పాలో అన్నివిధాల నయాన్ని భయాన్ని చెప్పిచూశాడాయన, వినలేదు. ఆయన రౌద్రాకారముదాల్చాడు. ఆఖరున చెప్పేశాడు. ఇంట్లో వుండటానికి వీల్లేదని, తనకంటికి యిక కన్పించకూడదని, ఆ పట్టుదలలో పుత్రప్రేమ కూడ నశించింది. నువ్వు గనక యీపెళ్ళి చేసుకోకపోతే నేను యే నుయ్యో గొయ్యో తప్పకుండా చూస్తానంటూ సుభద్రమ్మగారు కళ్ళనీళ్లుపెట్టింది.

శేషగిరిరావుకు విషమస్థితివచ్చింది. ఆకట్నం పెళ్లిచేసుకుని తల్లిదండ్రులకోర్కె నెరవేర్చి వాళ్ళకానందం కలగచెయ్యటమా? లేక వారితో విరోధం పెట్టుకుని, వారిని ధిక్కరించి, తన వాగ్దానము నిల్పుకోటముకోసము గృహపరిత్యాగము చెయ్యటమా? తనలా వెళ్ళిపోతే తన ప్రియమాత దుఃఖిస్తుంది. ఆమె అన్నంతపనీ చెయ్యగలదు. ఆమె హృదయము భాదపడుతుంది. కని, పెంచి, కంటికిరెప్పలా కాపాడినతల్లికి క్షోభకల్గించటమా?


సుధాచంద్రిక

అన్ని శగలను ఒక్కరోజులో పోగొట్టును. శగ, మూత్రనాళమందలి మంట, చురుకు తగ్గించును. గనేరియా క్రిములను ఎంతకాలము నుండియున్నను సంహరించి వ్యాధిని మొదలంట నివారించును.

చంద్ర

స్త్రీల ఋతుశూల, ఋతుబద్ధము, ఎరుపు, తెలుపు కుసుమలు, రజోదోషములను పోగొట్టి, ఆరోగ్యజీవనము నిచ్చును.

చంద్ర:—గర్భాశయరోగ నివారిణి.

అన్నిచోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ,

రాజమండ్రి.

ఈ సమస్య యెలా పరిష్కరించుకోవాలో అతనికి తోయ్యలేదు. అతని ఆలోచన్లు పరిపరివిధాల పరుగులెత్తినై. తనమిత్రులుతో చేసిన వాగ్దానము, చెప్పినమాటలు అన్నీ స్మృతిపథానికివచ్చాయి. తనే గనక యీపెళ్ళి చేసుకుంటే వాళ్ళంతా తన్నొక నీచుడిక్రింద ద్రోహికింద, వో చీడపురుగులా చూస్తారు. అది తను భరించగలడా? ఏమైనాసరే కట్నంపెళ్లి చేసుకోరాదు. యీ నిశ్చయంతో అతను నిర్మలంగా నిద్రపోయాడు.

రాత్రంతా ఆయనా ఆలోచిస్తూ నేవున్నాడు. వెర్రివాడు కాకపోతే కట్నము వద్దంటాడేమో అని ఆ కోపములో, ఆ పట్టుదలలో అలా అనేశాడేగాని, నిజముగా పోతాడేమో అని ఆయనకీ అదటుగానే వుంది. వెళితేమాత్రము వీడుచేసేదేవిటి నెలుక్కుంటూ యింటికి రావాల్సిందే అని ఒక ఆలోచన. ఈ ఆలోచనలతో తెల్లారింది.

అబ్బాయి పక్కమీదలేదు. ఉత్తరము రాసి పోయాడు. అదయినా నాలుగుముక్కలు.

'మీ అభిప్రాయాల్తో యేకీభవించలేను. నా కర్తవ్యాన్ని నిల్పుకుని నేను వెడుతున్నాను. మీ మాట దిఃఖరించినందుకు క్షమించాలి. శేషు'

ఆవిడ మొహాము ఆయన, ఆయన మొహాము ఆవిడాచూసుకు తెల్లబోయారు.


దివ్యమైన దీపావళీ వేడుక

# ప్రభావతి



నటీనటులు :

టి. ఆర్. రాజకుమారి, హొన్నప్ప భాగవతార్

యన్. యస్. కృష్ణన్, టి. ఏ. మధురం

తమిళకేంద్రాల్లో విజయవంతంగా నడుస్తోంది

ఆంధ్రదేశంలో
దీపావళి నాటికి
విడుదల

*

డిస్ట్రిబ్యూటర్స్ :

మురుగన్ టాకీ ఫిలిం కంపెనీ, గాంధీనగరం, బెజవాడ.

హెడ్ ఆఫీస్ : మధుర : : బ్రాంచి : బెంగుళూరు